ప్రభుత్వ కుట్రలో భాగంగానే దీక్ష భగ్నం

సమావేశంలో మాట్లాడుతున్న కొత్తూరి రవీందర్

కృష్ణ కాలనీ, డిసెంబర్ 21: ప్రభుత్వం కుట్రపూరితంగానే తాను చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను పోలీసులతో భగ్నం చేయించిందని ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సాధనకై ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే, శుక్రవారం సాయంత్రం పోలీసులు భగ్నం చేసి, అక్రమంగా అరెస్టు చేసి, దవాఖానకు బలవంతంగా తరలించడం సరికాదన్నారు. ఈ అక్రమ అరెస్టులను పూర్తిగా పార్టీ జిల్లా కమిటీ ఖండిస్తుందన్నారు. డిమాండ్లపై స్పందించే వరకూ ఉద్యమిస్తూనే ఉంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్, నాయకులు కుర్రి స్వామి నాథన్, బండారి దశరథ్, మోకిడి అశోక్, ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ ఉద్యోగులకు ఆరోగ్యశ్రీపై అవగాహన

ఏటూరునాగారం, డిసెంబర్ 21 : ఐటీడీఏలో పనిచేస్తున్న దినసరి వేతన ఉద్యోగులు ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించుకోవాలని ఆరోగ్యశ్రీ ఉమ్మడి జిల్లా మేనేజర్ విక్రమ్, టీం లీడర్ సుమన్ సూచించారు. ఐటీడీఏ కార్యాలయంలో పీవో ఆదేశానుసారం ఆరోగ్యశ్రీపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆరోగ్యశ్రీ సేవల గురించి వివరించారు. కాగా, పలువురు ఉద్యోగులు పలు దవాఖానల్లో సరైన సేవలు అందడం లేదని వారి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో స్టాటిస్టికల్ ఆఫీసర్ సురేశ్ బాబు, జేడీఎం కొండల్‌రావు, ఎన్‌హెచ్‌ఆర్‌ఎం మేనేజర్ మహేందర్, ఆరోగ్య మిత్రలు కొండ రమేశ్, సరస్వతి, రాంబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఆవిర్భావ దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 21: ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సింగరేణి ఆవిర్భావ దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కృష్ణకాలనీ అంబేద్కర్ క్రీడా మైదానంలో కొనసాగుతున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవం ఏర్పాట్లను జీఎం పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం కవీంద్ర, డీజీఎం సివిల్ రవికుమార్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, డీవైఎస్ఈ బాలరాజు పాల్గొన్నారు.

ప్రాధాన్యతా రంగాలకు రుణాలు అందించాలి

- ఈ ఏడాది పంట రుణ లక్ష్యం రూ.1,344.57 కోట్లు
- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 21 : ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలు అందించాలని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో సంబంధిత అధికారులతో డీఎల్‌సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు, లబ్ధిదారులకు జాప్యం లేకుండా రుణాలు ఇవ్వాలన్నారు. రుణ లక్ష్యసాధనకు సమన్వయం అవసరమన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణ లక్ష్యం రూ.1,344.57 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.447.33 కోట్లు సాధించామన్నారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న యూనిట్లను అధికారుల తరుచూ పర్యవేక్షించి, రుణ ప్రక్రియ పూర్తి చేయాలని, రికవరీ శాతాన్ని పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రైతు వేదికల్లో ప్రతినెలా సమావేశాలు చేపట్టి రుణ ప్రగతి పెంచేందుకు కృషి చేయాలన్నారు., గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ, కోళ్ల ఫారాలు, సెరికల్చర్ యూనిట్లు నెలకొల్పేందుకు పెద్ద మొత్తంలో రుణాలు ఇచ్చేలా కృషి చేయాలన్నారు. పట్టణ ప్రాంతంలో వీధి వ్యాపారులు, విద్యా రుణాలు సకాలంలో అందించాలని, మహిళా శక్తి ప్రోగ్రాం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు మోడల్ సీఎస్‌సీ కేంద్రాలు ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఆర్‌ఎస్‌ఈటీఐ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. రుణాల వినియోగంలో లబ్ధిదారులకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఐ ఎల్‌డీవో అలీ బాబా, డీఆర్‌డీఏ పీ నరేశ్, ఎల్‌డీఎం ఏ తిరుపతి, జిల్లా అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి

గణపురం : విద్యార్థుల్లోని సృజనాత్మకతకు పదును పెట్టి, వారిని భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని చెల్పూర్ కేటీపీపీలోని డీఏవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి, అభినందించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో కేటీపీపీ సీఈ శ్రీప్రకాశ్, ప్రిన్సిపాల్ శివప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక క్వారీ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ

మంగపేట, డిసెంబర్ 21 : ముండలంలోని వాడగూడెం సమీప గోదావరిలో గిరిజన సొసైటీ ద్వారా ఇసుక క్వారీ అనుమతికి ప్రజల నుంచి పర్యావరణ అభిప్రాయ సేకరణ కార్యక్రమం శనివారం అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి సునీత మాట్లాడుతూ వాడగూడెం సమీప గోదావరిలో సుమారు 13.50 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 2.70 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తీయడానికి ప్రభుత్వ అనుమతులు వచ్చాయని, ప్రజలు ఈ క్వారీ ఏర్పాటుపై అభిప్రాయాలను తెలపాలని కోరారు. గ్రామసభలో పలువురు గిరిజనులు ఇందుకు ఆమోదం తెలిపారు. తహసీల్దార్ రవీందర్, మినరల్ డెవలప్‌మెంట్ పీవో శ్రీకాంత్, ఏఈ సుభాష్, ఆర్ఐ యేసుపాదం, పర్యావరణ వేత్త సునందారెడ్డి, గిరిజన సంఘాల నాయకులు మడి శోభన్, మోడెం వెంకటేశ్వర్లు, బంగారి కేశవరావు, మడి సతీశ్, ఏకాంబరం, ధనలక్ష్మి, శ్రీను, బుచ్చయ్య పాల్గొన్నారు.

పోడు భూముల్లో మొక్కలు నాటొద్దు

పలిమెల, డిసెంబర్ 21 : పోడు భూముల్లో మొక్కలు నాటే కార్యాక్రమాన్ని ఫారెస్ట్ అధికారులు విరమించుకోవాలని మండలంలోని పంకెన గ్రామానికి చెందిన రైతులు కోరారు. ఈ మేరకు రేంజ్ అధికారికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ కొన్నేళ్లుగా భూమిని పోడు చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్నామని, ఆ భూముల్లో మొక్కలు నాటుతామని అధికారులు బెదిరించడం తగదన్నారు. రైతులు అంబాల పురుషోత్తం, పాగే సంతోష్, సతీశ్, పాగే మల్లయ్య, చిలుముల చంద్రయ్య, రాజయ్య, నవాబ్, నారాయణ, దుర్గయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ హామీతో దీక్ష విరమణ

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్21 : మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట జీఎస్పీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరాహార దీక్ష తహసీల్దార్ లక్ష్మీరాజయ్య హామీతో విరమించారు. కుమ్రంభీమ్ కాలనీ ఆదివాసీలు 30ఏళ్లుగా సాగుచేస్తున్న భూమిని గిరిజనులకు ఇవ్వాలని కోరుతూ దీక్ష చేపట్టారు. ఈ మేరకు తహసీల్దార్ శనివారం దీక్షలో కూర్చున్న వారికి కూల్‌డ్రింక్ అందించి దీక్ష విరమింపజేశారు. డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర మాట్లాడుతూ న్యాయం జరుగకుంటే ఆమరణ దీక్ష చేస్తామని తెలిపారు. ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నరసింహమూర్తి, ఏఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఉయిక శంకర్, కుమ్రంభీమ్ కాలనీ ఆదివాసీలు పాల్గొన్నారు.

జ్యుడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కమిటీ

కృష్ణ కాలనీ, డిసెంబర్ 21 : జ్యుడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాఅధ్యక్షుడిగా ఒల్లాల సదానందం, ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి సాయిచరణ్, కోశాధికారిగా కే స్వప్న, గౌరవ అధ్యక్షురాలిగా జీ అనితావాణి, అసోసియేట్ అధ్యక్షురాలిగా జీ అనిత, ఉపాధ్యక్షులుగా వీ శాంత, టీ రజిత, కే జగదీశ్వర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీలుగా ఎన్ శ్రీజ, సీహెచ్ కరుణశ్రీ, సఫాన్, మహిళా రిప్రజెంటీవ్‌గా బీ ప్రతిమ, స్పోర్ట్స్ సెక్రటరీగా ఎస్ బన్సీ వైష్ణవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జీ శివ, డీసౌజన్య, చైతన్య, దీపికా రాథోడ్, పీ రజిత ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అనితావాణి ప్రకటించారు. వారికి జ్యుడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆల్ ఇండియా సెక్రటరీ కుమ్మరి జగన్నాథం నియమాక పత్రాలు అందజేశారు. కాగా, నూతన కమిటీని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నారాయణబాబు అభినందించారు.

మోరంచ వాగులో పడి వృద్ధుడి మృతి

గణపురం, డిసెంబర్ 21 : ప్రమాదవశాత్తు మోరంచ వాగులో పడి వృద్ధుడు మృతి చెందిన ఘటన శనివారం మండలంలోని బస్వరాజుపల్లిలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన దామరపెల్లి బాపురావు(65) శుక్రవారం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. దాహం వేయడంతో పొలం పక్కనే ఉన్న మోరంచ వాగులో నీరు తాగేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోయాడు. కాగా, పొలం వద్దకు వెళ్లిన బాపురావు రాత్రి ఇంటికి రాకపోడంతో శనివారం ఉదయం కుటుంబ సభ్యులు వెతకగా వాగులో మృతదేహం కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలాన్ని ఎస్సై అశోక్ పరిశీలించారు. మృతుడి కుమారుడు దేవేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'ఏకీకృత పెన్షన్‌ను అంగీకరించే ప్రసక్తే లేదు'

గణపురం, డిసెంబర్ 21 : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యూపీఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించే ప్రసక్తే లేదని సీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ దిల్షాద్ స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, రెవెన్యూ ఉద్యోగులతో కలిసి 'కాకతీ' కదన భేరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉద్యోగులను తప్పుదోవ పట్టించేలా కేంద్ర ప్రభుత్వం ఎన్పీఎస్ పేరును యూపీఎస్‌గా మార్చిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ 22న వరంగల్‌లో నిర్వహించే సభను ఉద్యోగ, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి రంగరాజు, డీటీ భాస్కర్, ఎమ్మార్వై దేవేందర్, వెంకటేశ్, రఘు, రాజు రంజిత్, అశోక్, తిరుపతి, స్వప్న సుమతి పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

ఏటూరునాగారం, డిసెంబర్ 21 : వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారి గోపాల్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో శనివారం రొయ్యూరు పీహెచ్‌సీ పరిధిలోని వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో ఎక్కువ ప్రసవాలు అయ్యేలా చూడాలన్నారు. గర్భిణుల నమోదు వంద శాతం ఉన్నందున వైద్య సిబ్బందిని అభినందించారు. జాతీయ అసంక్రమిత వ్యాధుల మూడో విడుత స్క్రీనింగ్ వందశాతం కావాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రత్యేక నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో రొయ్యూరు పీహెచ్‌సీ వైద్యురాలు సుమలత, మంచుపల్లి వైద్యాధికారి యమునా, హెల్త్ ఎడ్యుకేటర్ స్వరూపారాణి, సూపర్‌వైజర్ గంగ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో తనిఖీ

తాడ్వాయి/వాజేడు : తాడ్వాయి మండల కేంద్రంలోని పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైద్యాధికారి చిరంజీవి, సంజీవరావు, వైద్య సిబ్బంది ఉన్నారు. అలాగే, వాజేడు పీహెచ్‌సీని కూడా డీఎంహెచ్‌వో తనిఖీ చేశారు. వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట వైద్యాధికారులు మనోహర్, మహేందర్, మధుకర్, యోహిత, జ్ఞానస, సిబ్బంది సంపత్, వెంకట రమణ, కోటిరెడ్డి, నాగేంద్రకుమారి, నాగవేణి, లలితా కుమారి, రాజేశ్వరి, ఛాయాదేవి, కన్యా కుమారి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె

ములుగులో అర్ధనగ్న ప్రదర్శన

ఏటూరునాగారంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న టీచర్లు

ములుగురూరల్/ఏటూరునాగారం, డిసెంబర్ 21 : ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె శనివారం 12వ రోజుకు చేరింది. ఈ మేరకు ఎస్ఎస్ఏ ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి కుమార్‌పాడ్యా, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, ఉపాధ్యక్షుడు ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేశ్, రాజేశ్వరి, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి, దేవేందర్, వెంకటేశ్వర్లు, నీలం బాబు, సుబ్బారెడ్డి, రజిత, అనిత, కల్యాణి, ఈశ్వరీ, చందన, భాగ్యలక్ష్మి, పుష్పనీల, అశ్విని, వెంకటలక్ష్మి, లలిత, ఉమాదేవి, ప్రతిభ, శాంత, విజయలక్ష్మి, రమణి పాల్గొన్నారు. అలాగే, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు డిమాండ్ చేశారు. ఏటూరునాగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా ప్రచురించిన కర పత్రాలను ఆవిష్కరించారు. మండల ప్రధాన కార్యదర్శి సారంగపాణి, సతీశ్, ఉపాధ్యాయులు కొర్ర రాజన్న, సాంబయ్య, సుమన్, లక్ష్మణ్, రమణ, ధర్మారావు, మాధవి, రమాదేవి, జయ, రజిత, రవళిక, శోభ మీనమ్మ పాల్గొన్నారు.

అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

వెంకటాపురం(నూగూరు) : అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ములుగురూరల్/ఏటూరునాగారం/కాటారం/వెంకటాపురం(నూగూరు)/చిట్యాల, డిసెంబర్21 : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి తక్షణమే పదవికి రాజీనామా చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం మల్లంపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, నిరసన తెలిపారు. నాయకులు రాజన్న, మల్లయ్య, కుమారస్వామి, వెంకన్న, సారయ్య, ముక్తయ్య పాల్గొన్నారు. అలాగే, ఏటూరునాగారంలో సీపీఐ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. బస్టాండు సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్, చిటమట రమేశ్, బండారి నర్సింహులు, బోట కృష్ణ, యాకూబ్, తోలం కృష్ణయ్య,తోకల రవి, సోడి అశోక్, మడికొండ రాకేశ్, గోగు మల్లయ్య, భూటా సింగ్ పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు) ఎస్టీఆర్‌సెంటర్‌లో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి గ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యుడు కుమ్మరి శ్రీను, కట్ల నరసింహాచారి, నాయకులు ఆదినారాయణ, కోకిల మాణిక్యం, సత్యం, పరిశిక రాంబాబు, పండా శ్రీను, శ్రీలత పాల్గొన్నారు. చిట్యాలలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏఐఎస్, విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య నిరసన తెలిపారు. అమిత్ షా చిత్రపటాలను దహనం చేశారు. కార్యక్రమంలో సౌత్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దూడపాక నరేశ్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజ్, మాసు రమేశ్, నేరేల్ల సమయ్య, పాముకుంట్ల చందర్, గుర్రపు తిరుపతి, గడ్డం సదానందం, ఏఐఎస్ నాయకులు కొల్లూరి అశోక్, దూడపాక శ్రీనివాస్, మాస్ రమేశ్ పాల్గొన్నారు. కాగా, కాటారంలో మాల మహానాడు ఉత్తర తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

వీడిన మహిళ హత్య కేసు మిస్టరీ

- డబ్బులు ఇస్తానని పిలిచి గొంతు నులిమి హత్య
- వివాహేతర సంబంధమే కారణం
- నిందితుడి అరెస్ట్ వివరాలు వెల్లడించిన కాటారం సీఐ

అరెస్ట్ వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగార్జునరావు

కాటారం, డిసెంబర్ 21 : మండలంలోని అంకుషాపూర్ శివారు అడవిలో భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన కాల్వ శైలజ(30) హత్య ఘటనలో నిందితుడు ఇనుగాల రమేశ్‌ను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు కాటారం పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగార్జునరావు వివరాలు వెల్లడించారు. శైలజకు అంకుషాపూర్ గ్రామానికి చెందిన ఇనుగాల రమేశ్‌తో పదేళ్లుగా వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయం ఇరువురి కుటుంబ సభ్యులకు తెలియడంతో గొడవలు జరిగాయి. శైలజకు దూరంగా ఉండడంతోపాటు తన వద్ద అవసరాల కోసం తీసుకున్న రూ.40వేలు తిరిగి ఇవ్వాలని రమేశ్‌కు పంచాయితీలో పెద్ద మనుషులు తీర్మానించారు. దీంతో ఆరు నెలలుగా రమేశ్‌ను శైలజ దూరం పెట్టడంతోపాటు తనకు ఇవ్వాల్సిన డబ్బులను అడిగింది. దీంతో ఆమెను హత్య చేసేందుకు రమేశ్ పథకం పన్నాడు. ఈ నెల 17న శైలజకు ఫోన్ చేసి అంకుషాపూర్‌కు వస్తే డబ్బులు ఇస్తానని రమేశ్ నమ్మించాడు. దీంతో రమేశ్‌ను కలిసేందుకు శైలజ బస్వాపూర్ వద్ద బస్సు దిగింది. అక్కడే ఉన్న రమేశ్ ఆమెను తీసుకుని అటవీ ప్రాంతం నుంచి కాలినడకన అంకుషాపూర్‌కు బయలుదేరారు. దట్టమైన అటవీ ప్రాంతంలోకి వెళ్లాక శైలజ గొంతు నులిమి శ్వాస ఆడకుండా చేసి చంపాడు. అనంతరం మృతదేహాన్ని పొదాల్లో పడేసి ఆకులు కప్పి ఇంటికి వెళ్లాడు. శైలజ ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆమె తల్లి దుర్గమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో అంకుషాపూర్ అటవీ ప్రాంతంలో శైలజ మృతదేహం దొరికింది. కాగా, ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ నాగార్జునరావు, ఎస్సై అభినవ్ మూడు బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. దీంతో రమేశ్ పెద్ద మనుషులతో కలిసి కాటారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తానే శైలజను హత్య చేశానని లొంగిపోయాడు. ఈ మేరకు రమేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు మహదేవపూర్ విద్యార్థులు

మహదేవపూర్, డిసెంబర్ 21 : మండల కేంద్రంలోని బాలికల ఉన్నత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పెద్ది ఐశ్వర్య, కృష్ణవేణి, సాయి స్నేహిత క్రాస్ కంట్రీ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం సరిత తెలిపారు. ఆదివారం కర్నూల్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులను శనివారం ఉపాధ్యాయులు, పీడీ గురుసింగ పూర్ణిమ ప్రత్యేక అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, రజిత, పాషా, సమ్మయ్య, ప్రసూన, వలీ, వీరేశం, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు సమీరుద్దీన్

మహాముత్తారం, డిసెంబర్ 21 : భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల కాటారంలో అండర్-18 విభాగంలో క్రీడలు నిర్వహించగా మహాముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన మహ్మద్ సమీరుద్దీన్ పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 22న నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూతల సమ్మయ్య తెలిపారు. ఈ మేరకు సమీరుద్దీన్‌కు కోచ్ ఐశ్వర్య, టీం మేనేజర్ పసుల రవికుమార్, సాంబమూర్తి, వీరన్న అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయికి జూకల్ విద్యార్థులు

చిట్యాల, డిసెంబర్ 21 : జూకల్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం గిరగాని కృష్ణ తెలిపారు. యోగాలో 8వ తరగతి విద్యార్థులు కట్ల మనోజ్ఞ, అన్నం అమ్ములు, బేస్‌బాల్‌లో 9వ తరగతి విద్యార్థులు పుట్టపాక మేఘన, నూనేటి ఐశ్వర్య ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు వీరిని హెచ్ఎం, ఉపాధ్యాయులు సాధు మమత, మారం స్వరూప, గాజుల శ్రీనివాస్, పెద్దపెల్లి యోగానందాచారి, మంగళపల్లి రామకృష్ణ, తుమ్మల ప్రసాద్ అభినందించారు.

ఉష్ కుంగ్ ఫూ పోటీలు ప్రారంభం

కృష్ణ కాలనీ, డిసెంబర్ 21 : జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా శనివారం భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలోని మినీ ఫంక్షన్ హాల్‌లో ఉష్ కుంగ్ ఫూ పోటీలను జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ క్రీడల్లో ఉష్ కుంగ్ ఫూ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీల్లో భూపాలపల్లి అమెచ్యూర్ ఉష్ అసోసియేషన్ విద్యార్థులు పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. నాయకులు చల్లూరి మధు, క్యాతరాజు సాంబమూర్తి, ఉష్ కుంగ్ ఫు జిల్లా అధ్యక్షుడు జలిగాం రాజు, జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్, టీమ్ మేనేజర్ పరమేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ డే

గోవిందరావుపేట, డిసెంబర్ 21 : మండలంలోని గోవిందరావుపేట జడ్పీహెచ్ఎస్ బాలికలు, ఎంపీపీఎస్ పాఠశాలల్లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులతో పలు వంటకాలు చేయించి ఎగ్జిబిషన్ నిర్వహించారు. వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు గొంది దివాకర్, కొర్ర రఘురాం, ఉపాధ్యాయులు రేణుక, వనజ, సుగుణాదేవి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

ములుగురూరల్/గణపురం/కాటారం/గోవిందరావుపేట/వెంకటాపూర్, డిసెంబర్ 21 : ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో శనివారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణి